# మహానందిలో చిరుత సంచారం కలకలం

- భయాందోళనలో గ్రామస్తులు, భక్తులు...
- సలహాలకు సూచనలకు పరిమితమైన అటవీ అధికారులు...
- ఎవరివో ఒకరి ప్రాణాలు తీసేంతవరకు చిరుతను బంధించరా...?

**టీ మీడియా, జూన్ 29, మహానంది:**

మహానంది క్షేత్ర పరిధిలో గత కొంతకాలంగా చిరుత సంచారం తో భక్తులు గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. ఉదయం రాత్రి వేళలని తేడా లేకుండా గుడి వెనక భాగంలో సంచరిస్తూ భక్తులను ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. మరొకసారి శనివారం తెల్లవారుజామున గోశాల ముందు సంచరించిన చిరుత పులిని, సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. గత రెండు రోజుల క్రితం చిరుత సంచారాన్ని పరిశీలించిన అటవీ ఉన్నత అధికారులు, దేవస్థానం



వారికి పలు సూచనలు ఇచ్చారు. అందులో భాగంగా నిన్న సాయంత్రం గోశాల చుట్టూ పరదాలను ఏర్పాటు చేసిన దేవస్థానం అధికారులు తక్షణమే చిరుతను బంధించి అక్కడి నుంచి తరలించాలని గ్రామస్తులు భక్తులు కోరుచున్నారు. పులి సంచారం నేపథ్యంలో స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని దేవస్థానం అధికారులు మైకులు ద్వారా సూచించారు. మరోవైపు చిరుతను బంధించాలంటూ అధికారులను స్థానికులు,భక్తులు వేడుకుంటున్నారు. అడవి శాఖ అధికారులు మహానందిలోని గోశాలను వేరే ప్రాంతానికి తరలించాలంటు, సలహాలు సూచనలు ఇస్తున్నారు తప్ప, చిరుత పులిని బంధించడం లేదని,10 సంవత్సరాలుగా రాని చిరుత ఈ మధ్యనేందుకు సంచరిస్తుందని, ఎవరివో ఒకరి ప్రాణాలు తీసేంతవరకు చిరుతను బంధించరా అని భక్తులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దిన దిన గండంగా ఆలయ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది. అటవీ శాఖ అధికారులు సలహా లకు, సూచనలకు పరిమితమైనారు తప్ప, చిరుత పులిని బంధించడంలో, ఎందుకు ఆలస్యం వహిస్తు న్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు, భక్తులు వాపోతున్నారు. చిరుత సంచారంతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ప్రజలు హడలిపోతు న్నారు. మహానంది క్షేత్ర పరిసరాల్లో చిరుత సంచారం అధికంగా ఉందని, అటవీ శాఖ అధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

# మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూత

**టీ మీడియా, జూన్ 29, ఆదిలాబాద్ :**



మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటీన కుటుంబసభ్యులు జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబసభ్యులు ఆయనను హైదరాబాద్‌కు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు.మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ను పార్టీ నుంచి టీపీసీసీ సస్పెండ్ చేయడంతో.. ఆయన కూడా కాంగ్రెస్‌ను కాదనుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన రమేశ్‌రాథోడ్.. బీజేపీలో చేరిపోయారు. రమేష్ రాథోడ్ 2009లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2018లో ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీచేసి ఓడిపోయారు. షెడ్యూల్ తెగలకు చెందిన రమేష్ రాథోడ్, అట్టడుగు స్థాయి నుంచి రాజకీయ నాయకుడుగా ఎదుగుతూ వచ్చారు. ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. అతను 1999లో ఖానాపూర్ అసెంబ్లీ స్థానం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. 2006%-%2009 మధ్య కాలంలో ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన భార్య సుమన్ రాథోడ్ ఖానాపూర్ అసెంబ్లీ స్థానానికి 2009%-%2014 ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఖానాపూర్ అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు రమేశ్ రాథోడ్. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. జూన్ 2021 లో ఈటెల రాజేందర్ తోపాటు భారతీయ జనతా పార్టీలో చేరారు.

## బండి సంజయ్ సంతాపం..

రమేష్ రాథోడ్ మృతి పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదిలాబాద్ ఎంపీగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా రమేష్ రాథోడ్ అందించిన సేవలు మరువలేనివన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి రమేష్ రాథోడ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. రమేష్ రాథోడ్ చనిపోయారంటే నమ్మలేకపోతున్న బండి సంజయ్.. రమేష్ రాథోడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాథోడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నని బండి సంజయ్ పేర్కొన్నారు.

# బీహార్ ప్రత్యేక హోదా తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

- బీహార్ ప్రత్యేక హోదా తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

**టీ మీడియా, జూన్ 29, పాట్నా :**



బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. శనివారం ఈ తీర్మానాన్ని ఆ రాష్ట్ర సిఎం నితీష్‌కుమార్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. కాగా బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని జెడియు, ఆర్‌జెడి పార్టీలు కేంద్రాన్ని ఎన్నో ఏళ్ల నుండి డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది నితీష్ నేతృత్వంలోని మంత్రివర్గం ప్రత్యేక హోదా తీర్మానాన్ని ఆమోదించింది. అయితే 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల నేపథ్యంలో తాము ప్రత్యేక హోదా డిమాండ్లను పరిశీలించబోమని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పుడు ఎన్డీయే కూటమిలో మిత్ర పక్ష పార్టీగా జెడియు డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం పరిశీలించి అమలు చేస్తే.. మరో మిత్ర పక్ష పార్టీగా టిడిపి కూడా ప్రత్యేక హోదా డిమాండ్‌ను ముందుకు తెచ్చే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

# తిరుమలనాథ స్వామి దేవాలయము అభివృద్ధి చేయాలి

- డా., జి.చిన్నా రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ కు వినతి

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రానికి దగ్గరలో 200సం,, రాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయము అభివృద్ధి పరుచుట ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుట, పార్క్, కళ్యాణ మండపము ఏర్పాటు చేయుటకై తమరికి అభ్యర్ధన. తిరుమలయ్య ఎక్స్ రోడ్డులో శ్రీ ఆంజనేయస్వామి 58 అడుగల విగ్రహం పెట్టడం గురించి 5 గుంటల భూమి ఇవ్వడం కొరకు బీజేపీ విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లా కేంద్రానికి దగ్గరగా 5 కి.మీ. దూరంలో 200 సం,, రాలు చరిత్ర పురాతన తిరుమలనాథ గుడి (తిరుమలయ్య గుడి) దిన దినాభివృద్ధి చెందుతు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతున్నది, భక్తుల కోర్కెలను తీరుస్తున్న



తిరుమలనాథుడి దేవాలయానికి భక్తుల సందర్శన పెరుగుతూనే వున్నది. తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో కూడా తిరుపతి తిరుమలలో 7 కొండలు వున్నట్లుగా ఇక్కడకూడా 7 కొండలు వున్నవి. తిరుమలలోని అడివిలో వున్నట్లుగానే ఇక్కడి తిరుమలయ్య గుట్టలలో కూడా అత్యంత అరుదైన, విలువైన వృక్షజాతి ఔషధ మొక్కలు గలవు. గతంలో ప్రభుత్వ ఆచార్యులు (ప్రొఫెసర్) తిరుమలయ్య గుట్టలలో అత్యంత విలువైన ఔషధ మొక్కలతోపాటు సంజీవని మొక్కను కూడా గుర్తించి ప్రపంచానికి తెలియజేశారు. ఇలా అత్యంత విలువైన మొక్కలతో కూడిన తిరుమలయ్య కొండలు గల అటవీ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచి పెద్ద పార్కును ఏర్పాటు చేసినచో విలువైన మొక్కలను కాపాడినట్లవుతుంది. పార్క్ వల్ల భక్తులకు, ప్రకృతి ప్రేమికులకు వనపర్తి జిల్లా కేంద్ర ప్రజలకు ఆహ్లాదం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా, వారణాసి కల్పన, కవిత, సుగురు లక్ష్మి, కవిత, బిజెపి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయనసాగర్ , పీఎం రాము, విజయ సాగర్, అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## జార్కండ్‌లో బిజెపి తుడిచిపెట్టుకుపోతుంది

- మాజీ సిఎం హేమంత్ సోరెన్

**టీ మీడియా, జూన్ 29, రాంచీ :**




త్వరలో జార?ండ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జార?ండ్‌లో బిజెపి తుడిచిపెట్టుకుపోతుందని, దానికోసం తాను కృషి చేస్తానని ఆ రాష్ట్ర మాజీ సిఎం హేమంత్ సోరెన్ అన్నారు. సోరెన్ శుక్రవారం మనీలాండరింగ్ కేసులో బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. శనివారం ఆయన రాంచీలో జెఎంఎం పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. 'జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాలని పగటి కలలు కంటోంది' అని సోరెన్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బిజెపిపై తీవ్రంగా మండిపడ్డారు. 'మాపై కుట్ర పన్నిన వారికి తగిన సమాధానం చెబుతాం. బిజెపి శవపేటికకు చివరి మేకు వేసే సమయం వచ్చింది. జార?ండ్‌లో బిజెపి తుడిచిపెట్టుకుపోతుంది. ఈ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముందుగానే జరగవచ్చని నాకు సమాచారం అందింది. అందుకు మేం సిద్ధంగా'. ఉన్నాం అని అని ఆయన అన్నారు. మనీలాండరింగ్ కేసు గురించి ఆయన ఈ సమావేశంలో మాట్లాడారు. 'నిజాన్ని ఎవరూ దాచలేరు. త్వరలో లేదా ఆ తర్వాతైనా అది బయటకు వస్తుంది. మరోసారి మీకు నాయకత్వం అందించడానికి మీ ముందుకు వచ్చాను' అని ఆయన అన్నారు.

## వైఎస్సార్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులు..

**టీ మీడియా, జూన్ 29, భట్టిప్రోలు:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజాగా వైఎస్సార్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు మండలం అద్దెపల్లి దళితవాడలోని వైఎస్సార్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తెలుగుదేశం పార్టీ నాయకులే ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని వైఎస్ఆర్సీపీ వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు నిరసనగా పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.



## రసాయన పరిశ్రమలో పేలుడు.. తప్పిన పెను ప్రమాదం

**టీ మీడియా, జూన్ 29, హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లోని పరిశ్రమల్లో వరుస పేలుడు ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. శుక్రవారం షాద్‌నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృత్యువాత పడిన ఘటనను మరిచిపోకముందే ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరంలోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడతో ఫ్యాక్టరీ యాజమాన్యం, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. సరకా ల్యాబొరేటరీస్‌లో రియాక్టర్ పేలడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే పరిశ్రమ ప్రాంగణం ఆవరణలో ఉన్న పలు వాహనాలకు మంటలు అంటుకుని దగ్ధయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## మొక్కలు నాటిన బజరంగ దళ్ నాయకులు

**టీ మీడియా,జూన్ 29, గోదావరిఖని ప్రతినిధి:**



రామగుండం కార్పొరేషన్ పరిధి పవర్ హౌస్ కాలనీ లోని కాశీ విశ్వేశ్వర ఆలయం ఆవరణలో శనివారం బజరంగదళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బజరంగ దళ్ ఆధ్వర్యంలో సేవా సాప్తాహం పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా గోదావరిఖనిలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అలాగే పేద ప్రజలకు మెడికల్ క్యాంపులు, ఆసుపత్రిలో ఉచితంగా చెకప్ లు చేయించడం, మందులు పంపిణీ చేయడం ఇలాంటివి అనేక కార్యక్రమాలు దేశవ్యాప్తంగా చేయాలని నిర్ణయించారు. అని పేర్కొన్నారు. అందులో భాగంగా సమాజం కూడా బజరంగ్ దళ్ తో కలిసి సేవలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మేడ గోని రవీందర్, వెంకటస్వామి, వెంకన్న, సమ్మన్న, సత్యానారాయణ, శివ, సత్యానారాయణ, శ్రీనివాస్, లింగన్న, దిగంబర్, అరవింద్, చక్రపాణి, అనిల్, సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డి.శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**



మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. డి.శ్రీనివాస్ మృతికి నివాళులర్పించడం జరిగింది. వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ పీసీసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డి శ్రీనివాస్ మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలియజేయడం జరిగింది. వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైయస్ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి డి శ్రీనివాస్ పిసిసి అధ్యక్షులుగా కొనసాగడం జరిగింది. డి శ్రీనివాస్ సాధారణ కార్యకర్తలను సామాన్య ఆత్మీయంగా పలకరించేవారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు మంత్రి పదవులలో, ఇతర ముఖ్యపదవులలో అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిమల్ల యాదయ్య, కిరణ్ కుమార్, కమ్మర్ మియా,చెన్న రాములు, కోళ్ల వెంకటేష్,రాగి వేణు, చీర్ల జనార్దన్, నారాయణ,కౌన్సిలర్ పద్మపరశురాం,దివాకర్,మెంటపల్లి రాములు,అబ్దుల్లా, దాసరాజుల భాస్కర్,జానకి రాముడు,జానంపేట నాగరాజు,వెంకటేశ్వర్ రెడ్డి, నందిమల్ల రాములు,గడ్డం వినోద్,నరసింహ,అసిఫ్, రాము, రాంబాబు, రవి,ఆనంద్ సాగర్,రాంజీ,విజయ్,శివ,ఇర్ఫాన్, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో వ్యక్తి మృతి

- మానవత్వం చాటుకున్న ఆలయ ఏఈఓ వెంకటేశ్వర్లు...

**టీ మీడియా, జూన్ 29, మహానంది:**



మహానంది దేవస్థానంలో చిత్తూరు జిల్లా పెద్దమంద్యం వెలిగళ్ళు గ్రామానికి చెందిన చేరుపాట్ల ముత్యాల రెడ్డి (55) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. కాశీ యాత్ర ముగించుకొని రెండు రోజుల క్రితం తోటి భక్తులతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మహానంది దేవస్థానానికి స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారు తిరుగు ప్రయాణంలో సొంత గ్రామానికి ప్రయాణం అయ్యారు. ఇతను తర్వాత వస్తానని చెప్పడంతో వారు వెళ్లిపోయారు. ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆలయ ఏఈవో ఓ .వెంకటేశ్వర్లు మృతుని వద్ద ఆధార్ కార్డు ఆధారంగా, వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. అనంతరం ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని తరలించి, మానవత్వాన్ని చాటుకున్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి

- చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ రాజు

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**



గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బాల్య వివాహాలు కొనసాగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత అందరికీ ఉందని చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ రాజు అన్నారు. శనివారం వనపర్తి మండలం అంకుర్ గ్రామం ఉపాధి హామీ కూలీలకు బాలల హక్కులు , బాల్యవివాహాలు గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్ స్కూల్ కి వెళ్ళని పిల్లలు , బాల కార్మికులు తదితర వాటిపై అవగాహన కల్పించారు . బాల్య వివాహాలు అరికట్టేందుకు తల్లిదండ్రులు నుంచి చైతన్యం రావాలని , బాలల హక్కులను పరిరక్షించడంతోపాటు బాలికలను వేధించే వ్యక్తులు అఘాయిత్యాలకు పాల్పడే వారిపై చట్టం కఠినంగా వ్యవహరించనున్నారు , పిల్లలను అక్రమంగా పెంచుకోవడం నేరమని అందుకు మూడేళ్లు జైలు శిక్ష , లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి పి ఎస్ ఔట్రిచ్ వర్కర్ నరేష్ . ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది.

## సాయిచందు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**



.మలిదశ ఉద్యమ నాయకుడు గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలమూరు కరువు,ప్రజల దీనస్థితి గూర్చి పూర్తి అవగాహన కలిగిన సాయి చంద్ తమ ప్రాంత ప్రజల కష్టాలు పోవాలని తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు క్రియాశీలక పాత్ర పోషించిన తీరు మరువలేనిదని అన్నారు.చట్ట సభలలో అడుగుపెట్టాలి అన్న తన కోరిక తీరకముందే మనని విడిచివెళ్ళడం బాధ కలిగించిందని మనప్రాంత వాసిగా సాయిచంద్ కి అండగా ఉంటాం అని అన్నారు. రావుల చంద్రశేఖరరెడ్డి ఆయన చిత్రపట్టానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

# రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొన్న కారు

- ఇద్దరు యువకులకు గాయాలు..
- కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు..

**టీ మీడియా, జూన్ 29, మహానంది:**

రెండు ద్విచక్ర వాహనాలను కారు ఢీకొని ఆపకుండా వెళ్లిపోయిన ఘటన శనివారం చోటు చేసుకుంది. మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోని పైపులు, రింగుల ఫ్యాక్టరీ వద్ద నంద్యాల నుండి గిద్దలూరు వెళ్తున్న కారు రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొని ఆపకుండా వెళ్లిపోయింది.ఈ ప్రమాదంలో గాజులపల్లె గ్రామానికి చెందిన నరేష్, వలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడి స్థానికులు మహానంది పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చికిత్స నిమిత్తం గాయాలైన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, దిగువమెట్ట చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందజేయడంతో, వారు కారును అదుపులోకి తీసుకున్నారని మహానంది పోలీసులు తెలిపారు.




## కంది పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం


- పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రైతులకు కంది పంట సాగు పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . నాగర్ కర్నూలు శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. 800 ల మంది రైతులకు ఒక ఎకరాకు సరిపడే మూడు కిలోల చొప్పున ఉజ్వల కంది విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.చిన్నా రెడ్డి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పరిసరాలను పరిశీలించడం జరిగింది.దానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సహా సంచాలకులు ఎం మల్లారెడ్డి , పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది, యన్.సి. సి.ఎఫ్ వారి బృందం, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లో కూలిన టెర్మినల్ పైకప్పు..

**టీ మీడియా, జూన్ 29, రాజ్‌కోట్ :**



భారీ వర్షాలకు దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో టెర్మినల్-1 వద్ద పైకప్పు కుప్పకూలిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఇది మరవకముందే గుజరాత్‌లోనూ ఇలాంటి ఘటనే తాజాగా చోటు చేసుకుంది. రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లోని ఓ టెర్మినల్ పైకప్పు శనివారం ఉదయం కూలిపోయింది. ప్రస్తుతం గుజరాత్‌లో భారీ వర్షాలు కురుస్తున్నారు. దీంతో ఈదురు గాలులకు ప్రయాణికుల పికప్, డ్రాప్ పాయింట్ వద్ద ఉన్న టెర్మినల్ పైఉన్న పందిరి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. కాగా, గుజరాత్‌లోనూ భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే ఐఎండీ తుఫాన్ హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే ఐదు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది.

# నడి రోడ్డుపై ప్రసవాలు.. వాగు ఒడ్డున ప్రయాణాలు

- ఆదివాసీ బిడ్డల ప్రసవ వేదన..



**టీ మీడియా, జూన్ 29, ఆదిలాబాద్:**

ప్రపంచమంతా కుగ్రామంగా మారుతున్న వేళ అడవుల జిల్లాలోని ఆదివాసీ కుగ్రామాలు మాత్రం ఇంకా నరకకూపాలుగా మారుతున్నాయి. వర్ష కాలం వచ్చిందంటే చాలు పొంగిపొర్లుతున్న వాగులు, అడుగు తీసి అడుగు వేయాలేని దారులు.. అంబులెన్స్ రాని రహదారులు.. అక్కడి తల్లుల పాలిట మృత్యు దారులవుతున్నాయి. రహదారి మార్గాలు లేక అంబులెన్స్‌లు రాక ఎడ్ల బండ్లే ఏర్ అంబులెన్స్‌లు అవుతున్నాయి. పురిటి నొప్పులతో నరకం చూస్తున్న గర్భిణిలను సమయానికి ఆస్పత్రులకు చేర్చే దారి లేక ప్రసవ వేదనను అంతంతకు పెరిగిపోతోంది. అదృష్టం ఉంటే నడి రోడ్డుపై ప్రసవం లేదంటే తల్లి బిడ్డా మరణం.. ఇది అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మారుమూల గ్రామాలలో వర్ష కాలం నిత్యం కనిపించే దృశ్యాలు. వాగులు దాటి సమయానికి ఆస్పత్రికి చేరితే సరి.. లేదంటే తల్లి బిడ్డా ప్రాణాలు ఆ వాగు ఒడ్డునే గాల్లో కలవాల్సిన దుస్థితి. గర్భిణీల పాలిట శాపంగా మారుతున్నాయి ఉమ్మడి ఆదిలాబాద్ నరకదారులు.అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ ఏజెన్సీ గ్రామాలు నడక దారి కష్టాలతో నరక యాతన అనుభవిస్తున్నాయి. పొంగుతున్న వాగులతో నిలిచిపోతున్న రాకపోకల కారణంగా గర్భిణీలు, బాలింతలు మృత్యువుతో పోరాటం చేయాల్సిన దుస్థితిని కలిపిస్తున్నాయి. స్వాతంత్ర్య వచ్చి 7 దశాబ్దాలు దాటి, తెలంగాణ రాష్ట్రం వచ్చి రెండు దశాబ్దాలు దాటినా.. ప్రభుత్వాలు మారినా పాలకులు మారుతున్న ఆదిలాబాద్ ఆదివాసీ గూడాల దుస్థితి మాత్రం మారడం లేదు. తాజాగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బావోజీపేట్ లో చోటు చేసుకున్న ఘటనే అందుకు సాక్ష్యం.గత ఏడాది కురిసిన వర్షాలకి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బావోజీపేట్ గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా కోతకు గురైంది. రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే రాకపోకలకు కష్టంగా మారింది. తాజాగా కురిసిన వర్షానికి ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో గ్రామానికి చెందిన గిరిజన గర్భిణి వనితకు పురిటి నొప్పులు రావడంతో ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబం సిద్ధమైంది. గ్రామంలోకి అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేకపోవడంతో భర్త గంగాధర్, ఆశా కార్యకర్త కళాబాయి కుటుంబ సభ్యుల సాయంతో ఎడ్ల బండిపై ఆస్పత్రికి తరలించారు. గతుకుల రోడ్డు కావడంతో మూడు కిలోమీటర్లు ప్రయాణించేందుకు గంటన్నర సమయం పట్టింది. సిరిచెల్మకుదారికి చేరుకోగానే స్థానికుల సాయంతో గర్భిణీ జీపులో ఇచ్చోడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. తీరా ఇచ్చోడ ఆస్పత్రికి తరలించాక.. నెలలు నిండలేదని వనితను వైద్య సిబ్బంది రిమ్స్ కు రెఫర్ చేశారు. ఒక్క వనితనే కాదు ఆదిలాబాద్ లోని 300 కు పైగా ఆదివాసీ మారుమూల గ్రామాల్లోని గర్భిణుల పరిస్థితి ఇదే..ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో ఉన్న 540 ఏజెన్సీ గ్రామాలలో 320 గ్రామాలు వాగుల కారణంగా ప్రతి ఏడాది వర్ష కాలం నరక యాతన తప్పడం లేదు ఆదివాసీ తల్లులకు. ప్రసవ వేదనను పంటి దిగువన భరిస్తూనే ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ ఆస్పత్రులకు చేరుతున్నారు గిరిజన తల్లులు. జిల్లాలోని 320 ఏజెన్సీ గ్రామాలకు వర్షాకాలం మొత్తం వనవాసం తప్పడం లేదు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం మామిడిగూడ బీ, జీ గ్రామాలు అలాంటివే. వాగులు పొంగితే ప్రాణాలు కాపాడుకోవాలన్న.. వైద్యానికి అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రి చేరాలన్నా దేవుడి మీద భారం వేసి వాగు ప్రవాహంలో అడుగులో అడుగేసి సాగడం తప్ప మరో మార్గం లేదు.వాగులు దాటే దారులు లేక.. 108 లు వచ్చే మార్గం కనిపించక ఆదిలాబాద్ అడవుల్లో పురిటి నొప్పులతో అడవి తల్లులు అరగోస పడక తప్పడం లేదు. నడి రోడ్డుపై ప్రసవాలు, వాగు ఒడ్డున ప్రసవాలు.. ట్రాక్టర్లలలో తరలిస్తుండగా ప్రసవాలు ఇక్కడ నిత్యకృత్యమవుతున్నాయి. గత రెండేళ్ల క్రితం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కొడిపె మల్లుబాయికి, ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్ పంచాయతీ పరిధిలోని మామిడిగూడ(జి) గ్రామానికి చెందిన గర్భిణి ఉయిక గాంధారి.. కొమురంభీం జిల్లా పెంచికల్ పేట మండలం కమ్మర్ గాం పంచాయితీ పరిదిలోని నందిగాంలో తలండి సులోచన.. ఇలా ఈ మూడు ఘటనలతోనే ఆగిపోలేదు ఆదిలాబాద్ ఏజెన్సీలోని గిరిజన తల్లుల ప్రసవ వేదన కష్టాలు.గత రెండేళ్లలో 48 కేసులు నమోదవగా.. అందులో 30 మంది నవజాత శిశువులు పుట్టగానే మృత్యవాత పడగా, నలుగురు తల్లులు మార్గ మధ్యలోనే ప్రాణాలు విడిచిన పరిస్థితి. వర్ష కాలం వచ్చిందంటే చాలు ఉమ్మడి ఆదిలాబాద్ లో గర్భిణీలకు ఇవే ప్రసవ వేదనలు. వాగు నరకాన్ని దాటి సమయానికి ఆస్పత్రికి చేరితే తల్లి బిడ్డా ప్రాణాలతో బయటపడ్డట్టు లేదంటే నడి రోడ్డుపైనే నిండు నూరేళ్లు నిండినట్టే. ఇన్ని ఘటనలు చోటు చేసుకుంటున్న ఇక్కడి ప్రజాప్రతినిధులు మాత్రం స్పందించరు. ఇది ఏజెన్సీ ప్రజల దుస్థితి. ఉమ్మడి ఆదిలాబాద్ ఏజెన్సీలో ఇంకెప్పుడు మాతృమూర్తులకు గర్భశోకం తీరుతుందో.. వాగు కష్టాలు దాటే ప్రసవ వేదన ఎన్నడు ఆగుతుందో.. రహదారి కష్టాలు తీరి అంబులెన్స్ లు గ్రామాలకు చేరి పురిటి కష్టాలు ఎన్నడు గట్టెక్కుతాయో చూడాలి.

## సమన్వయంతో పనిచేసి చిన్నారుల బాల్యాన్ని కాపాడుదాం

- జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజవత్



**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి సమన్వయంతో పనిచేసి చిన్నారులను బాల్యాన్ని కాపాడుదాం ఆని జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజవత్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పి శ్రీరామదాసు తేజవత్ ఆధ్వర్యంలో జూలై 1 నుండి జూలై 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ లో జిల్లా పోలీస్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ గమాట్లాడుతూ. బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని, అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో కలిసి పనిచేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని అన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా జిల్లాలోని ఆపరేషన్ ముస్కాన్ బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు.బాలకార్మికులుగా పట్టుకున్న పిల్లలను స్టేట్ హోమ్ కు పంపించే ముందు జిల్లా మెడికల్ అధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అడిషనల్ ఎస్పీ తెలిపారు. బాలకార్మికులను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాంబాబు , లేబర్ ఆఫీసర్ రఫీ , చిన్నమ్మ తామస్ , ఎస్.ఐ రవి ప్రకాష్ , ఎస్.ఐ అంజద్ , హెడ్ కానిస్టేబుల్ సుగుణ, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, నరసింహ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ మృతి పట్ల వై ఎస్ జగన్ సంతాపం



**టీ మీడియా,జూన్ 29,తాడేపల్లి :**

మాజీ మంత్రి, తెలంగాణకు చెందిన సీనియర్ నాయకుడు, పీసీసీ మాజీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ గారి మరణం పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ సంతాపం తెలిపారు.తన తండ్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డితో డి.శ్రీనివాస్ గారికి ఉన్న అనుబంధం మరిచిపోలేనిదని గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. డి.శ్రీనివాస్ గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## డివిజన్ ప్రజలకు తాగునీరు అందజేత



**టీ మీడియా, జూన్29, గోదావరిఖని ప్రతినిధి:**

రామగుండం కార్పొరేషన్ పరిధి 45వ డివిజన్ ద్వారకానగర్ లో నిత్యం తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే స్థానిక కార్పొరేటర్ కొమ్ము వేణు చొరవ తీసుకొని నగరపాలక సిబ్బంది తో శనివారం మంచినీటి సమస్యను తీర్చారు. స్థానిక వీధుల్లో నీటి సమస్యతో ఎదుర్కొంటున్న ప్రజలకు నగరపాలక సిబ్బందితో మాట్లాడి నిత్యం ఆ వీధుల్లో ట్యాంకర్లు వచ్చే విధంగా కృషి చేశారు. ఇందుకు సహకరించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సతీష్, మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులాం ముస్తఫా, స్థానికులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో తమిళనాడు ఐఏఎస్ అధికారి పూజలు



**టీ మీడియా, జూన్ 29, మహానంది:**

మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం తమిళనాడుకు చెందిన ఐఏఎస్ అధికారి మణికంఠన్ దంపతులు (నంద్యాల జిల్లా పార్లమెంట్ ఎన్నికల ఎక్స్ పెండేచర్ అధికారి)పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది తహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం



**టీ మీడియా,జూన్ 29,ఓదెల:**

పెద్దపెల్లి జిల్లా, ఓదెల మండలం,మన గ్రోమోర్ ఆధ్వర్యంలో అభ్యుదయ రైతులఆత్మయ కలయిక, ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, నుండి, కోరమండల్, మనగ్రోమోర్, కంపెనీ, వారు, అభ్యుదయ, రైతులను, గుర్తించి, వారిని, సంస్థ ద్వారా, రైతులను, సన్మానించారు,ఈ కార్యక్రమం లో జోనల్ మేనేజర్, శ్రీనివాస్ రెడ్డి, రైతు సోదరులకు, అందించిన, సేవల గురించి, తెలియజేయడం, జరిగింది,మన గ్రోమోర్ నుంచి వచ్చిన, కొత్త, ప్రోడక్ట్, మోటా డెమో , ను ఉత్తమ రైతుల చేత అవిష్కరించడం, జరిగింది, కంపనీ మార్కెట్ ఏరియా మేనేజర్, నరేష్, మేనేజర్ అనిల్ ప్రోడక్ట్ యొక్క, ఉపయోగల గురించి, వివరించారు, ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి, రైతు లను, ఎంపిక చేయడం జరిగింది, అందులో, ఓదెల, మండలం,పోత్కపల్లి, గ్రామానికి చెందిన, వంగ సంధ్య, మహేష్, ఓదెల గ్రామానికి చెందిన, బోడకుంట మనిషా రాజు,ఎంపిక చేసి సన్మానం చేయడం జరిగింది.

## మలిదశ ఉద్యమ నాయకుడికి ఘన నివాళులు



**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

మలిదశ ఉద్యమ నాయకుడు గాయకుడు సాయిచంద్ కి బి.ఆర్.ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. బి.ఆర్.ఎస్ పార్టీ తరపున ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సమయములో తన ఆట పాటలతో యువతను చైతన్యం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అవిర్భావం వల్లనే మన భవిష్యత్తు బాగుంటుందని నమ్మి ఉద్యమించిన సాయిచంద్ మొదటి వర్ధంతిని నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉన్నంతవరకు సాయిచందు ప్రజలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,నాయకులు ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నీలస్వామి, స్టార్.రహీమ్, సూర్యవంశమ్.గిరి,చిట్యాల.రాము, జోహేబ్ హుస్సేన్, ఎం.డి.గౌస్, వహీద్, తోట. శ్రీను, రాజు, వజ్రాల.రమేష్, రాజు మరియు సిరిగిరి.మన్నెం, సిరివాటి.శంకర్ పాల్గొన్నారు.

## తిరుమలలో ముదురుతున్న మఠాల వ్యవహారం

### పోరాటానికి పిలుపునిచ్చిన జనసేన



**టీ మీడియా, జూన్ 29, తిరుమల :**

తిరుమలను మఠాల వ్యవహారం కుదిపేస్తోంది. మఠాల అక్రమ కట్టడాలు, నిర్వహణ వ్యవహారాలపై జోరుగా చర్చ నడుస్తోంది. ముఠాలకు కేంద్రాలుగా మఠాలు మారిపోయాయంటున్న జనసేన పోరాటం.. రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మఠాల నిర్మాణాలను తప్పుపడుతూ కొందరు స్వాజీలు సైతం ప్రత్యక్ష నిరసనలకు దిగడంతో కొండమీద మఠాల ఇష్యు ముదిరింది. తిరుమల అతిపెద్ద ధార్మిక క్షేత్రం. తిరుమలేశుడు కొలువైన వైకుంఠంలో పలు మఠాల నిర్మాణానికి టిటిడి అనుమతి ఇవ్వడంతో ప్రస్తుతం 33 వరకు మఠాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వైష్ణవ సంప్రదాయం మేరకు శ్రీవారి నిత్య కైంకర్యాలు జరిగే తిరుమల క్షేత్రంలో శ్రీకృష్ణదేవరాయలు కాలం నుంచి మఠాల సంప్రదాయం వచ్చింది. రాయలవారి కాలంలో కర్ణాటకకు చెందిన వ్యాసరాయరు తిరుమల ఆలయ పర్యవేక్షణ చేపట్టగా క్రీస్తు శకం 1522 నాటి నుంచి 12 ఏళ్ల పాటు వ్యాసరాయులు పాలన తిరుమలలో సాగింది. ఈ మేరకు అప్పుడే వ్యాసరాజ మఠం తిరుమలలో ఏర్పడింది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఉచితంగా భోజన వసతి కల్పించడం, మఠాధిపతులు తిరుమలకు వచ్చినప్పుడు సేద తీరేందుకు వీలుగా అప్పటి నుంచే ఈ మఠాల ఏర్పాటు అనివార్యమైంది.ఇలా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన మఠాధిపతులు, పీఠాధిపతులు తిరుమలలో కార్యకలాపాలు సాగించేందుకు వీలుగా మఠాల నిర్మాణం జరిగింది. ఆయా మఠాలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు వెంకన్న దర్శనానికి వచ్చినప్పుడు పెద్ద మర్యాద, చిన్న మర్యాదలు చేపట్టాల్సి ఉండగా టిటిడి సైతం ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమంలోపు ఇష్టికపాల్ మర్యాదలు ఆయా మఠాల సాంప్రదాయాల ప్రకారం టిటిడి ఇప్పటికే చేస్తోంది. ఇలా తిరుమలలో వసతి సౌకర్యం లేని రోజుల్లో భక్తులకు మఠాధిపతులు, పీఠాధిపతులకు వసతికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు వీటిని అందుబాటులోకి తెచ్చారు. దీంతో క్రమంగా తిరుమలలో మఠాల ప్రాధాన్యత పెరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మఠాధిపతులు, పీఠాధిపతులు తిరుమలలో తమ పలుకుబడికి ప్రాధాన్యత ఇచ్చే ప్రయత్నం చేయడంతో మఠాల సంఖ్య పెరిగింది. ఇలా 2004 వరకు తిరుమలలో 18 మఠాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 33 కు చేరుకుంది. ఈ మేరకు తిరుమలలో మఠాల నిర్మాణాలు, అవసరాలకు తగ్గట్టు మరమ్మత్తులు చేస్తుండటంతో అత్యాధునిక సౌకర్యాలతో మోడ్రన్?గా మారిపోతున్నాయి. దీంతో తిరుమల మఠాల నిర్వహణపై గత కొన్నేళ్ళుగా విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.ప్రభుత్వ పెద్దలతో తమ పలుకుబడిని ఉపయోగించుకొని తిరుమలలో మఠాలను నిర్మించడం, ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న మఠాలను పునర్నిర్మాణం పేరుతో కట్టడాలు చేపట్టడం చర్చగా మారింది. ఈ నేపథ్యంలోనే విశాఖ శారదా పీఠం మఠం నిర్మాణ పనులు తెరమీదికి వచ్చింది. తిరుమలలో ఉన్న విశాఖ శారదా పీఠం 6 అంతస్తుల్లో చేపట్టిన విస్తరణ పనులపై వివాదం నెలకొంది. అనుమతులు లేకుండా నిబంధనలను ఉల్లంఘించి శారదా పీఠం మఠాన్ని విస్తరిస్తోందని పక్కనే ఉన్న మరో మఠం కోర్టును ఆశ్రయించింది. దీంతో మఠాల నిర్మాణ పనులపై టిటిడి జోక్యం చేసుకుంది. గత ఏప్రిల్?లో పనులను ఆపివేసింది. అయితే ఇప్పుడు విశాఖ శారదా పీఠానికి చెందిన మఠం అక్రమ కట్టడాలను ప్రశ్నిస్తూ జనసేన.. ప్రత్యక్ష పోరాటానికి దిగింది. తిరుమలలో మఠాల నిర్వహణ తీరును తప్పుపడుతోంది. రెండ్రోజుల క్రితం తిరుమలలో విశాఖ శారదా పీఠం నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించిన జనసేన నేతలు.. తిరుమలలో మఠాల పేరుతో కోట్లాది రూపాయల స్కాం జరుగుతోందని ఆరోపించారు. అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు జరుగుతున్నా టిటిడి అధికారులు పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.విశాఖ శారదా పీఠానికి గత ప్రభుత్వం విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చిందని ఆధారాలతో అక్రమ నిర్మాణాలను బయటపెట్టిన జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్.. తిరుమలలో జరుగుతున్న మఠాల అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని ఎన్డీయే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తిరుమల ప్రక్షాళన మఠాల నుంచే ప్రారంభం కావాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కొందరు స్వామీజీలు కూడా తిరుమలలో జరుగుతున్న శారదా పీఠం మఠం విస్తరణ పనులను తప్పుపడుతున్నారు. గోగర్భం డ్యాం వద్ద ఉన్న విశాఖ శారదా పీఠానికి చెందిన మఠం అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలంటూ శ్రీనివాసానంద సరస్వతితో పాటు మరికొందరు స్వామీజీలు హిందూ సంస్థలతో కలిసి నిరసనకు దిగారు. ఒకవైపు జనసేన నేతలు, మరోవైపు స్వామీజీలు నిరసనలు చేపట్టడంతో టీటీడీ రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమయింది. మఠం నిర్మాణ పనుల వ్యవహారం కోర్టులో ఉందని టీటీడీ చెబుతోంది. తిరుమలలో మఠాల నిర్వహణ ధర్మ ప్రచారం లక్ష్యంగా కాకుండా ధనార్జనే ధ్యేయంగా సాగుతుందని జనసేన నేతల ఆరోపణలు చేస్తున్నారు. స్వామీజీల నిరసనలతో ముదురుతున్న మఠాల వ్యవహారాన్ని టిటిడి ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

## పుస్తకాల విక్రయదారునికి జరిమానా




**టీ మీడియా, జూన్ 29, గోదావరిఖని ప్రతినిధి:**

డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా అనధికారిక%శీ%గా పుస్తకాలు విక్రయిస్తున్న బుక్ స్టాల్ నిర్వాహకులకు మునిసిపల్ అధికారులు శనివారం జరిమానా విధించారు. రామగుండం కార్పొరేషన్ పరిధి పవర్ హౌస్ కాలనీ లో ఒక నివాసగృహంలో పుస్తకాలు నిలువ చేసి శ్రీ స్టూడెంట్ బుక్ పాయింట్ పేరుతో విక్రయాలు జరుపుతూ మీ సేవలో డి అండ్ ఓ లైసెన్స్ కోసం నగర పాలక సంస్థ కు దరఖాస్తు సమర్పించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లిన హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ,శ్రీనివాస్ లు నిర్వాహకులు లైసెన్స్ కోసం ఆన్లైన్ లో తప్పుడు కొలతలు నమోదు చేసినట్లుగా గుర్తించారు.దీంతో నిర్వాహకులకు తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 ప్రకారం నిర్ణీత రుసుముకు 25 రెట్ల జరిమానా రూ 13,500/- విధించారు.నివాస ప్రాంతంలో వ్యాపార నిర్వహణ, లైసెన్స్ కోసం ఆన్ లైన్ లో తప్పుడు కొలతలు నమోదు చేయడం కారణంగా పుస్తకాల దుకాణానికి జరిమానా విధించినట్లు నగర ప్లెక్క్ సంస్థ అధికారి కిరణ్ తెలిపారు.

## శ్రీవారి లడ్డు నాణ్యత మరింత పెంచడానికి చర్యలు

**టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు**



**టీ మీడియా,జూన్ 29, తిరుపతి:**

: వారి లడ్డు ప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో శనివారం ఈవో కార్యాలయంలో టీటీడీ అధికారులు, డైరీ నిపుణులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మరింత నాణ్యమైన నెయ్యిని ఎలా కొనుగోలు చేయాలి, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా కాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా పరీక్షించాలి తదితర అంశాలపై, అందుకు తీసుకోవలసిన మార్పులను తెలియజేయాలని ఆయన నిపుణులను కోరారు.ప్రముఖడైరీ నిపుణులు శ్రీ విజయభాస్కర్ రెడ్డి, శ్రీ సురేంద్రనాథ్ లడ్డు నాణ్యత పెంచేందుకు ఎస్ఎస్ఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన నెయ్యిని ఎలా తయారు చేస్తున్నారు, ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా అగ్ మార్క్, టీటీడీ నిబంధనల ప్రకారం నెయ్యి నాణ్యత ఎలా ఉండాలనే విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు వివరించారు. నాణ్యమైన నెయ్యి యొక్క ప్రామాణిక విలువల గురించి వారు తమ పిపిటిలో తెలిపారు. త్వరలో లడ్డు నాణ్యత మరింత పెంచడానికి అవసరమైన నెయ్యి సమకూర్చుకోవడానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు.ఈ సమావేశంలో జెఈఓ శ్రీమతి గౌతమి, ఎస్వి గోశాల డైరెక్టర్ శ్రీ హరినాథ్ రెడ్డి, కొనుగోలు జిఎం శ్రీ మురళీకృష్ణ, ఎస్ఇ-2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో జిల్లెల



**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

గోపాల్పేట మండలంలో ఉపాధ్యాయుడు పరమేష్ చారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి .గోపాల్పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పరమేష్ చారి ఉపాధ్యాయుడు పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . వారి సేవలను గుర్తు చేసుకొని వారికి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లోక్ నాథ్ రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది,ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

జిల్లాలో వివిధ రంగాల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్, ఆర్డిఓ,అదనపు కలెక్టర్, రెవిన్యూ కలెక్టర్ వివిధ దశలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా నాణ్యతగా పరిష్కరించాలని అన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసిల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తుల పరిష్కారం చేయాలని అన్నారు.దరఖాస్తులో ఎక్కువ భాగం పెండింగ్ మోటిషన్. సక్సెషన్. టి ఎల్ 33. డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని. వాటిని వేగవంతం చేయాలని. అవసరం అవసరం అనుకున్న చోట భౌతికంగా ఫీల్డ్ కి వెళ్లి పరిష్కారం మార్గం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ ఎం నాగేష్, వనపర్తి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి రాలు పద్మావతి, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా ధరణి ఆపరేటర్ శంకర్ నాయక్, కలెక్టరేట్ ఏవో, విశ్రాంతి తహసిల్దార్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గోకుల్ దాస్. వివిధ మండలాల తహసీల్దార్లు. తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వము విద్య, వైద్యం వ్యవసాయానికి ప్రాధాన్యత

-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**టీ మీడియా, జూన్ 29, వనపర్తి బ్యూరో :**

జిల్లా పరిషత్ సమావేశంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి , జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా చిన్నా రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు.2019 లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వము విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. విద్యను అభివృద్ధి పరచడంలో భాగంగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా త్వరలోనే కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభమైందని, రెండో దశలో మరిన్ని పోస్టులు భర్తీ చేసి విద్యా శాఖను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పుడు ఉన్న సాగునీటి పథకాలకు అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి ఏడువేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ చేసి తీరుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

## కలెక్టర్ ని కలిసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి, విప్ లక్ష్మణ్ కుమార్



**టీ మీడియా జూన్ 29,జగిత్యాల:**

పట్టణం మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ అమలుతోపాటు యావర్ రోడ్డును 100 ఫీట్ల మేరా విస్తరణ చేపట్టాలని తగిన నిధులు మంజూరు చేసి పట్టణ మున్సిపల్ అభివృద్ధికి తొడ్పాడాలని జీవన్ రెడ్డి,లక్ష్మణ్ కుమార్ కలిసి కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.